క్లుప్తంగా

సమగ్ర విచారణ చేపట్టాలి



అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : గత ప్రభుత్వం యాదాద్రి ఆలయ పునర్నిర్మాణానికి కేటాయించిన నిధులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేయలేదని నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆరోపించారు. వర్షాలు పడితే ఆలయంలో లీకేజీలు అవుతున్నాయని భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, నాయకులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఏశాల అశోక్, మహేందర్, రాజు, పుష్ప, భాగ్యమ్మ, విజయలక్ష్మి, పెంటమ్మ, మల్లయ్య ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన గోద పాండు సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు విజ్ఞానం సంపాదించుకున్నవారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండు నాయక్, ఉపాధ్యాయులు రాంబాబు, విజయేందర్‌రెడ్డి, పద్మలత, శ్రీనివాసచారి, ఉపేందర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంతో పాటు మున్సిపాలిటీ పరిధి లింగారెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్కూల్‌బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కేజీబీవీ ప్రత్యేకాధికారి భవాని, వైద్యుడు జయంత్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

గుండాల: మండలంలోని బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం గ్రామ ప్రత్యేకాధికారి ప్రత్యూష తనిఖీ చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, నీటి కులాయిలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సయ్య, ఉపాధ్యాయులు భిక్షమయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

యూ టర్న్ ఏర్పాటు చేయాలి

రామన్నపేట : పట్టణంలోని చేపల మార్కెట్ వద్ద యూ టర్న్ ఏర్పాటు చేయాలని కోరుతూ మత్స్యకార్మిక సంఘం నాయకులు సోమవారం ఆర్ అండ్ బీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సంఘ అధ్యక్షుడు కందుల హన్మంత్, పిట్టల మత్స్యగిరి, లక్ష్మీనారాయణ, రేపాక పోచమ్మ, యాట భాగ్యమ్మ, కందుల లలిత, కేశబోయిన ఇందిరమ్మ, యాట అనసూయ, పద్మ, రాములమ్మ, లక్ష్మమ్మ, సుక్కమ్మ ఉన్నారు.

చెక్కులు అందజేత

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండి ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందిన పలువురికి మంజూరైన ప్రమాద బీమా చెక్కులను సోమవారం యాదగిరిగుట్టలో నిర్వహించిన ఆలేరు అసెంబ్లీ బీఆర్‌ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బాధితకుటుంబాలకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సుశీల

తుర్కపల్లి: గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధిపథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్, కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్ బాబునాయక్, కోమటిరెడ్డి సంతోషభాస్కర్ రెడ్డి, రహెమత్ షరీఫ్ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఊరికి దూరంగా వైకుంఠధామం

- ఉత్తటూరులో రెండు కిలోమీటర్ల దూరంలో నిర్మాణం
- ప్రజలు వినియోగించకపోవడంతో నిరుపయోగంగా మారిన వైనం
- సొంత భూముల్లో, పాత శ్మశాన వాటికల్లో అంత్యక్రియలు



ఉత్తటూరులో నిరుపయోగంగా ఉన్న వైకుంఠధామం

రామన్నపేట : చివరి మజిలీకి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో గత ప్రభుత్వం వైకుంఠధామాలను నిర్మించింది. కానీ ఊరికి దూరంగా వైకుంఠధామాలు నిర్మించడంతో వీటిని వినియోగించుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. దీంతో లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠ ధామాలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. మండలంలోని ఉత్తటూరు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 2019లో వైకుంఠధామం కోసం రూ. 12.60లక్షల నిధులు మంజూరయ్యాయి. గ్రామ సమీపంలో వైకుంఠధామం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం లేకపోవడంతో అధికారుల ఒత్తిడి మేరకు ఊరికి 2కి.మీ దూరంలో వైకుంఠధామాన్ని నిర్మించారు. వైకుంఠధామంలో స్నానపుగదులు, స్టోర్ రూం, బర్నింగ్ ప్లాట్‌ఫామ్స్, ప్రహరీ, గేటును నిర్మించి 2022లో ప్రారంభించారు.

ఊరికి దూరంగా..

గ్రామానికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో జనంపల్లికి పోయే రోడ్డుకు వైకుంఠధామం నిర్మించడంతో దహన సంస్కారాల కోసం వైకుంఠధామం వద్దకు వెళ్లడానికి గ్రామస్తులు ఆసక్తి చూపడం లేదు. భూములు ఉన్న కొంతమంది సొంత స్థలాలలోనే అంత్య క్రియలు నిర్వహిస్తుండగా భూమి లేని వారు పిల్లిగూడెం వెళ్లే దారిలో గల కుంటలో దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. దీంతో రెండేళ్లుగా గ్రామ శివారులో నిర్మించిన వైకుంఠధామం తాళం తీసిన పాపాన పోలేదు. నిర్మాణ సమయంలో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ గడవులోగా నిర్మాణం చేయాలనే ఒత్తిడితో అనాలోచితంగా నిర్మించారని ప లువురు ఆరోపిస్తున్నారు. వైకుంఠధామం విని యోగించేలా ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పీవీ శ్యాంసుందర్‌రావు

భువనగిరి : విద్యార్థులు చదువుతో పాటు యువత క్రీడల్లో రాణించాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు, పీఆర్ ఫౌండేషన్ అధినేత పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకుని గత నెలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం స్థానిక ఎంఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయ ఝాన్సీ మాట్లాడుతూ దేశం కోసం సమాజం కోసం ప్రతి విద్యార్థి పనిచేయాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కత్తుల ప్రమోద్, సుర్వి మణికంఠ, బుచ్చి, దీపిక, సాయి, నితిన్, సంజయ్, సాయిరాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సన్నాహక సమావేశం

అడ్డగూడూరు: ఈ నెల 7న బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన జరిగే సమావేశానికి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ముఖ్య కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సంఘాల బాధ్యులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, సత్యంగౌడ్, నాయకులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, గూడెపు పరమేష్, బాలెంల అరవింద్, గజ్జెల్లి రవి, నర్సిరెడ్డి, సోమిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానం



మోత్కూరు : పాడిచేడు మాజీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

మోత్కూరు: మండలంలోని పాడిచేడు గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులను సోమవారం పంచాయతీ కార్యాలయంలో పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పేలపూడి మధు, ఉపసర్పంచ్ కప్పె మల్లేష్, పాలకవర్గ సభ్యులు మల్లం లక్ష్మి, కె.అండాలు, చామకూర వనజ, యాదగిరి, బండ వనజ, జిట్ట వీరమ్మ, తొంట సుగుణమ్మ, బుంగ పరమేష్ లను శాలువలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నం కిరణ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, సత్యనారాయణ, మల్లేష్, షణ్ముఖాచారి, బండ రామనర్సయ్య, జిట్ట భిక్షం, హెచ్‌ఎంలు సత్తయ్య, అండాలు, డాక్టర్ దివ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామ మాజీ పాలక వర్గ సభ్యులను సోమవారం పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నా యిని నర్సింహారెడ్డి దంపతులతో పాటు మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించారు. సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు సామ నరేందర్‌రెడ్డి, నిమ్మరెడ్డి నరేందర్‌రెడ్డి, లోడి రాజు, నిమ్మరెడ్డి అశోక్‌రెడ్డి, కంబాలపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట్ గ్రామ తాజా మాజీ పాలకవర్గ సభ్యులను సోమవారం పలువురు గ్రామస్తులు సన్మానించారు. తాజా మాజీ సర్పంచ్ పూదూరు నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామాల పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాతరాజు సత్యంను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాట్లాడుతూ వార్డుమెంబర్, ఎంపీటీసీగా, సర్పంచ్‌గా గ్రామానికి ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు శ్రావణ్‌కుమార్, బోదుల లింగస్వామి, బర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న పాశం భాస్కర్

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. సోమవారం పట్టణంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల గురించి పల్లెపల్లెకు వెళ్లి క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం త్వరలో భువనగిరిలో నిర్వహించే కిషన్‌రెడ్డి సభ కోసం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చేరిగే శ్రీనివాస్, దూడల బిక్షం, చిక్క కృష్ణ, వెంకటేశ్వరావు,పట్టణ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్, అనిల్ పాల్గొన్నారు.

లక్కారం చెరువులోకి మూసీ జలాలు మళ్లించేందుకు కృషి



ఎంపీపీ, జెడ్పీటీసీలకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, గ్రామస్తులు

చౌటుప్పల్ : లక్కారం చెరువులోకి మూసీ జలాలు మళ్లించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మూసీ జలాల మళ్లింపు అంశంపై నీటిపారుదల శాఖ అధికారులు, గ్రా మస్తులు, రైతులతో సోమవారం వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగువ నుంచి వెళ్తున్న పిలాయిపల్లి కాలువ ద్వారా ఎగువన ఉన్న లక్కారం చెరువులోకి జలాలను మళ్లించాల్సి ఉందన్నారు. లక్కారం చెరువులో నీరు సంవృద్ధిగా ఉంటే దిగువ బాగంలో భూగర్భ జలాల కొరత ఉండదన్నారు.లిఫ్ట్ ద్వారా నీటిని తీసుకురావాల్సి ఉన్నందున అందుకు అవసరమైన ప్లాన్, బడ్జెట్ రూపకల్పన చేయాలని డీఈ కృష్ణారెడ్డికి సూచించారు. అనంతరం పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, మంజులశ్రీనివా స్‌రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుకుంట్ల మల్లే షం, చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, భు జంగం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మృతుల కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామ 4వ వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి మల్లమ్మయాదయ్య దంపతుల కుమారుడు పరశురాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరశురాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నా యకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారె డ్డి, గుండగోని రామచంద్రు, ఎర్రబెల్లి కృష్ణ, అంతటి నర్సయ్య, నాగార్జునరెడ్డి, కూరెళ్ల ఉప్పల య్య, వెంకన్న, వీర స్వామి పాల్గొన్నారు. మున్సిపల్ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు బోడ శ్రీను కుమారుడు మల్లేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారం ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్ రెడ్డి, కల్యాణ్ చక్రవర్తి, అనిల్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, బయ్యని పిచ్చయ్య, దబ్బేటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

చౌటుప్పల్ : ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పలువు రు జర్నలిస్టులు సోమవారం ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల 113, 114 సర్వే నంబర్‌లలోని ప్రభుత్వ భూమిని కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని ఆ భూమిలో తమకు ఇంటిస్థలాలు కేటాయించాలని కోరారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ ఎంపిక పోటీల్లో స్థానిక సెయింట్ ఎలిజబెత్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన ఎం. కై లాష్, పి. మాన్విక, వి. కృతిక, పి.మణిచరణ్, బి. అలీషా గ్రేస్, ఏ. అనిరుద్, హర్షిత్‌లను సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ లాలా, వైస్ ప్రిన్సిపల్ పవిత్రా, పీఈటీ యాదగిరి తదిరులు పాల్గొన్నారు.

గౌరెల పెంపకందారుల సర్వసభ్య సమావేశం

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలోని కల్యాణి గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు చిన్నం బాలేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పశువుల అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పండిత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సిద్దులు, డైరెక్టర్లు వెంకటేశ్, రాములు, తిరుమలయ్య, బాల్‌నర్సింహ, శల్వోజి నర్సయ్య, సుబ్బూరి జహంగీర్, చిన్నం జానయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాల్లో అధిక వసూళ్లపై చర్య తీసుకోవాలి

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మీ సేవా కేంద్రాల్లో వినియోగదారుల నుంచి నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అధికం వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ మోత్కూరు వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోచం సోమయ్య సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆధార్ అప్ డేట్ కోసం, ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అదనంగా రూ.30 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



భూదాన్‌పోచంపల్లి : సమ్మె నోటీస్ అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు



ఆలేరురూరల్ : కరపత్రం ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. సోమవారం ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో స్కీమ్ వర్కర్లతో కలిసి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. గ్యాస్‌పై సబ్సిడీ ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు, కార్మికులకు రూ.26వేల కనీసవేతనాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, కార్మికులు బాలయ్య, సత్తయ్య, చాంద్‌పాష, లింగస్వామి, బాబు, శంకరయ్య, ఉపేందర్, లక్ష్మి, వెంకటమ్మ, జయమ్మ, స్వప్న, శారద, అమృత పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఈ నెల 16న నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కో రుతూ భారత కార్మిక సంఘాల సమైఖ్య(ఐఎఫ్ టీయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేట వద్ద బంద్‌కు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భా స్కర్, బాలరాజు, సిద్దులు, సిద్దేశ్వర్, భాస్కర, సోమరాజు, జయంత్, భజంగం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా బోధన చేయాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ

తుర్కపల్లి: విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా బోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆలోచన పెంపొందించే విధంగా బోధన చేయాలన్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా అసైన్‌మెంట్‌ను అనుసరిస్తూ బోధించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆప్యాయతతో బోధించనప్పుడు వారిలో తప్పని సరిగా మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, స్వరూపరాణి, మాలతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. సోమవారం సోమవారం ప్రధాన రోడ్డు వెంట ఉన్న గృహాల యజమానులకు నోటీసులు అందజేశారు. సకాలంలో నిర్మాణాలు తొలగించుకోకుంటే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తొలగిస్తామన్నారు. తొలగించడానికి అయ్యే ఖర్చును కూడా యజమానుల నుంచే వసూలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రవణ్ కుమార్, మోహన్, నరేందర్, భీముడు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

మోత్కూరు: పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. సోమవారం మోత్కూరులో ఆన్ లైన్‌లో పట్టభద్రుల ఓటు కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి కిరణ్, అన్నెపు పవన్, సుంకిశాల అనిల్, కూరెళ్ల నవీన్, గణేష్, యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి : మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి దూషించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, పార్టీ నాయకులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జనగాం పాండు, పుట్ట వీరేష్,చిరంజీవి, సురేష్, రాజశేఖర్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ పద్మజ జన్మదిన వేడుకలు



పద్మజను సన్మానిస్తున్న ర్యాకల శ్రీనివాస్

భువనగిరి : పట్టణంలోని నవ్య నర్సింగ్ హోమ్‌కు చెందిన డాక్టర్ పద్మజ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆమెను శాలువాతో సన్మానించారు. అంతకు ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దివాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై చర్చించి సీసీరోడ్ల నిర్మాణం, డ్రైయినేజీల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలన్నారు. హన్మాపురం గ్రామం వద్ద విద్యుత్ జంక్షన్ సమీపం నుంచి బస్వాపురం వరకు గల మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గంగసానిపల్లి నుంచి బస్వాపురం గ్రామం వరకు మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ పాండు, చిన్నం శ్రీనివాస్, మైసయ్య, పోచమ్మ, గిరీష్, వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరి రూరల్ : మండలంలోని రాంచంద్రపురం గ్రామానికి చెందిన మిత్రుడు భువనగిరి ధనుంజయ గౌడ్ ఇటీవల మృతిచెందాడు. కాగా మండలంలోని చందుపట్ల గ్రామంలోని జిల్లా ప రిషత్ హైస్కూల్ 1997–98 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు సమకూర్చిన రూ.36 వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన నాళ్ల అండమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు సహకారంతో రూ. 10వేల ఆర్థికసాయాన్ని సోమవారం స్థానిక బీజేపీ నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. అదే విధంగా మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డిలు బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగ జగన్, మచ్చగిరి, దోగిపర్తి సంతోష్, అనిల్ కుమార్, సాయిరెడ్డి, మురళి, మోహన్ రెడ్డి, బాలయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జోగు ముత్తయ్యకు సోమవారం పలువురు యువకులు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మత్స్యగిరి, కూరెళ్ల నాగయ్య, రవి, కొమ్ము నరేష్, మత్స్యగిరి, గడ్డం శివాజీ, ఉప్పల నాగరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

మోత్కూరు : లైట్ వెయిట్ వెహికిల్ మోటార్స్ ఓనర్స్ అసోసియేషన్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపాల్‌దాస్ భిక్షం, ఉపాధ్యక్షుడిగా బొద్రబోయిన మత్స్యగిరి, ప్రధాన కార్యదర్శిగా చింత మహేష్, కోశాధికారిగా కె.శివ, సహాయ కార్యదర్శిగా జినుకల కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కె.రమేష్, ఎస్.వినోద్‌కుమార్, సురేష్‌చారి, గొడిశాల శ్రీను, జి.కృష్ణ, ఎస్.నరేందర్, ఎం.వెంకన్న, పి.అంజయ్య, జి.బాబు, శివ, ఎండీ షబ్బీర్, కొప్పుల రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్‌గా సంగి నవీన్‌కుమార్, ఎంఎస్ఎఫ్ ఇన్‌చార్జ్‌గా సుంకర వినయ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాటికాయల నరేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప్యాధ్యక్షుడు గుడెపు మధు, పట్టణ అధ్యక్షుడు నవీన్, నర్సింగరావు, వినయ్, అంజయ్య, గ్యార కుమార్, భరత్, కార్తీక్, పవన్ తదితరలు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు వినతి

చౌటుప్పల్ : మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎండి.పాష, దాసు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, అన్నపూర్ణ, శ్రీలత, జ్యోతి, తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధులు కేవీ బీ.కృష్ణారావు, వెన్‌రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహ, సురేందర్, శ్రీలత, మమత, నీరజ, సంధ్య, జయశ్రీ, భవాని, ఝాన్సీరాణి, ప్రసన్నలక్ష్మి, కీర్తన, అనూషణ్, రమాదేవి, అరుణకుమారి, సంధ్య పాల్గొన్నారు.

రాజన్నకుంటలో చేపలు పట్టిన వారిపై చర్య తీసుకోవాలి

గుండాల: మండలంలోని వెల్మజాల గ్రామంలోని రాజన్న కుంటలో అక్రమంగా చేపలు పట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్మజాల గ్రామంలోని కుంటలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను పోసి పట్టుకుని జీవనం సాగిస్తున్నామని గ్రామానికి చెందిన కొంత మంది ఇతర గ్రామాల నుంచి కూలీలను పిలిపించి సుమారు 6 క్వింటాళ్ల చేపలను పట్టించారన్నారు. తాము ఆర్థికంగా నష్టపోయామన్నారు. కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ, నర్సింహ, సోమయ్య, ఎల్లయ్య, బాలకృష్ణ, నాగారం రమేష్, లక్ష్మయ్య, కృష్ణ, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.